


*(నిన్నటి తరం, మొన్నటి తరంతో పోలిస్తే నేటి తరంలో వస్తున్న మధురగీతాల సంఖ్య తక్కువే అయినప్పటికీ - అప్పుడు అరా వస్తూ, ఎన్నెన్నో కారణాల వల్ల అంతగా గుర్తింపుకి నోచుకోని మధురగీతాలు ఈ తరంలో కూడా ఉన్నాయి. అటువంటి వాటి గురించి, కొన్ని స్పీడు పాటల మధ్య కూడా తొంగి చూస్తున్న మాధుర్యపు విలువల గురించి, వాటిలోని సంగీత సాహిత్య ప్రమాణాల గురించి వాటి పూర్వాపరాలతో సహా వీలయినంతలో సాధ్యమైనంతగా అందించటమే ఈ శీర్షిక లక్షణం, లక్ష్యం!!)*

చిత్రం: కృష్ణార్జున (2008), రచన : రామజోగయ్య శాస్త్రి, సంగీతం: కీరవాణి

గానం: మనో, మధుబాలకృష్ణన్, అభినయం: నాగార్జున (దేవుడు), విష్ణు(జీవుడు)

జీవుడు: పెద్ద మర్రికేమొ చిన్నకాయలిచ్చి - సన్నతీగల్లోన గుమ్మళ్ళు కాయించి
చిత్రం చేస్తివి గురువా - ఎందుకో చెప్పగలవా...!?
బురద గుంటలో తామర నుంచి - ముద్దు గులాబికి ముళ్ళనడ్డుపెట్టి
చిత్రం చేస్తివి గురువా - ఎందుకో చెప్పగలవా...!?
దేవుడు: లెక్కలేని చిత్తరాలు కళ్ళముందు లేవా
గుట్టు విప్పి చెప్పుకుంటుపోతే అంతు చూడగలవా
అసలెందుకు నీకీ గొడవ - కాస్త ఊరికే ఉండలేవా...!? ||2||
జీవుడు: అందమైన కస్తూరి జింకను - అడవిలోకి తోలేసినావు
మందలుగ పందులనేమో - ఊరిమీద కొదిలేశావు
అంతో ఇంతో పొల్లు పోనిదే - రాతలేవీ రాయవు నువ్వు
లెక్క తప్పుపోనిదే నువ్వు నిద్దుర పోలేవు
దేవుడు: ముచ్చటైన మనిషిని తెచ్చి - పల్లెల్లోన పెంచింది నేను
కోతి మూక అల్లరినంతా - కోనల్లోనె దాచివుంచాను
ఆచితూచి ఆలోచించే - అన్ని నేను చేసుంటాను
చొప్పదంటు సందేహాలకు - ఎట్టా దొరుకుతాను...!?
ఎందుకు నీకీ గొడవ - కాస్త ఊరికే ఉండలేవా...!?
అసలెందుకు నీకీ గొడవ - కాస్త ఊరికే ఉండలేవా...!?



జీవుడు: నేలపైన ముక్కాలు భాగం - ఉప్పునీరు నింపేసినావు
తాగునీరు లోతున దాచీ - బావులెన్నో తవ్వించావు
కొంచమైన తిరకాసు లేనిదే - ఏ పనీ చెయ్యగ లేవు
తారుమారు తప్పుల తోనే - దేవుడి వయ్యావు
దేవుడు: ఉప్పులేని ఉత్తుత్తి వంటా - ఒక్క పూట తినలేవు నువ్వు
సంద్రమున్నదందుకేననీ - వీలుగా మరిచిపోయావు
లేనిపోని ప్రశ్నలు వేసే - చిట్టి బుర్ర నీకు ఇచ్చింది నేను
దాన్ని నువ్వు సాన పెట్టకుంటే - అర్థం కాను నేను
ఏది ఎక్కడుందో అక్కడుంటే మేలు - ఎందు చేత ఉందో తెలుసుకుంటే చాలు
చిత్రం బోధ పడదా - చిక్కులే తీరిపోవా...!
గడ్డిపోచ నుండీ గగన దీపాలు - అన్ని చోట్ల ఉంది నాదె ఆనవాలు
లోకం రంగుల పరదా - చిత్రమే నాకు సరదా...

**Raja_musicologist@rediffmail.com**

ఈపాట వినడానికి ఇక్కడ క్లిక్ చేయండి..